క్లుప్తంగా

సీతారాములకు హనుమంత సేవ


హనుమంతునిపై ఊరేగుతున్న సీతారాములు

పొదలకూరు : మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా గురువారం రాత్రి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించారు. అనంతరం సీతారాములు హనుమంతునిపై ఊరేగారు. గ్రామోత్సవం సందర్భంగా భక్తులు ప్రదర్శించిన పండరి భజన ఆకట్టుకుంది. శుక్రవారం రాత్రి గరుడ సేవ వైభవంగా నిర్వహించారు. బాణసంచా, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపు కొనసాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

హంస వాహనంపై కోదండరామస్వామి



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పట్టణంలోని కోదండ రామస్వామి ఆలయంలో స్వామివారికి హంస వాహన సేవ గురువారం అర్ధరాత్రి వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గ్రామంలో సీతారాములను ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



పొదలకూరు : పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక అధికారి విజయవర్రప్రసాద్ ఆధ్వర్యంలో అగ్ని, రోడ్డు ప్రమాదాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెమో ద్వారా అగ్నిప్రమాదాలు సంభవిస్తే ప్రాథమికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులు వారి బంధువులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పొదలకూరులో ప్రజాగళం సభ

• హాజరుకానున్న చంద్రబాబు

పొదలకూరు : పొదలకూరులో శనివారం మధ్యాహ్నం 2.25 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరు కానున్నారు. స్థానిక రామనగర్‌గేటు సెంటర్‌లో సభ నిర్వహణకు టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి. సమీపంలో ఉన్న మర్రిపల్లి గ్రామం వద్ద హెలిప్యాడ్‌ను నిర్మించారు. గూడూరు నుంచి పొదలకూరు సభకు చంద్రబాబు హాజరుకానున్నారు.

డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పడేస్తే చర్యలు

నెల్లూరు(బారకాసు): డ్రైనేజీల్లో మురుగు పారుదలకు అడ్డంకిగా మారుతున్న ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేస్తే జరిమానాలు విధిస్తామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ హెచ్చరించారు. నగరంలోని 9వ డివిజన్ కుసుమహరిజనవాడ ప్రాంతంలో జరుగుతున్న డ్రైనేజీల్లో పూడికతీత పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో కాలువల్లో పూడికతీత, దోమల నివారణ చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు. చెత్తను రోడ్లపై పడేయకుండా కార్పొరేషన్ చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే అందజేసి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.

రేపు కవి సమ్మేళనం

నెల్లూరు(బృందావనం): సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 21న కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజం హాల్‌లో సాయంత్రం 5గంటలకు 'మన నెల్లూరు-మన కీర్తి ప్రదాతలు' అనే అంశంపై కవి సమ్మేళనం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనే కవులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన కవులు 78938 47709 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మంచి చేశాం.. ఆశీర్వదించండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్న, పక్కన ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి


సభకు హాజరైన గ్రామ ప్రజలు

• కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి మంచి చేశామని, ప్రజలు ఆశీర్వదించాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని పెనుబల్లి గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీగా అన్నివీధుల్లో తిరిగారు. వైఎస్సార్‌సీపీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. పెనుబల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా రూ.21.25 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఇవే కాకుండా అభివృద్ధి పనులకు సంబంధించి సీసీరోడ్లు, డ్రెయిన్లు, పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర పనులకు రూ.కోట్లలో తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన ఓ నాయకుడు వైఎస్సార్‌సీపీ ద్వారా ఎదిగి ప్రస్తుతం డబ్బుకు అమ్ముడుపోయాడన్నారు. టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అక్రమ సంపాదనతో నాయకులను కొంటున్నారని, అయితే ప్రజలందరూ వైఎస్సార్‌సీపీకే మద్దతుగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు బల్లి కల్యాణ్ చక్రవర్తి, పార్టీ టౌన్, రూరల్ కన్వీనర్లు మల్లికార్జునరెడ్డి, సతీష్‌రెడ్డి, నాయకులు మోర్ల మురళి, కౌన్సిలర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన బోధన అవసరం

• వీఎస్‌యూ రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి



ప్రేరణ మిత్ర కరదీపకను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి

వెంకటాచలం : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే మెరుగైన బోధన అవసరమని వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి సూచించారు. మండలంలోని కాకుటూరు వద్దనున్న వీఎస్‌యూలో విద్యార్థుల్లో లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ అభ్యసనాలపై వీఎస్‌యూ పరిధిలోని డిగ్రీ కళాశాలల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సమన్వయకర్తలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్నతనం నుంచే 'ప్లే వే' పద్ధతి ద్వారా విద్యను ఏవిధంగా ఇవ్వాలి, నైపుణ్యాలు అందుకోవడానికి, ఉన్నతికి భాష అవరోధం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో యూనిసెఫ్, సమగ్ర శిక్ష ఫౌండేషన్, సేవ్ ది చిల్డ్రన్స్ వంటి స్వచ్ఛంద సంస్థల సహకారంతో వినూత్న అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలియజేశారు. అనంతరం ప్రేరణ మిత్ర కరదీపకను ఆవిష్కరించారు. ప్రేరణ మిత్ర యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, స్కూల్ యాప్‌లో ఎలా మ్యాప్ చేసుకోవాలనే అనే విషయాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనిసెఫ్, సమగ్ర శిక్ష ఫౌండేషన్ ప్రతినిధులు స్వాతి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా గరుడోత్సవం


గరుడ వాహనంపై విష్ణుమూర్తి

మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలులో తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన సంగమేశ్వర బ్రహ్మోత్సవాలు గురువారం అర్ధరాత్రి జరిగిన గరుడోత్సవం(శాంతి ఉత్సవం)తో ముగిశాయి. సంగమేశ్వరాలయంలో వివాహానంతరం శివపార్వతులు మనుబోలులోని శివాలయానికి వచ్చే క్రమంలో స్థానిక విష్ణాలయంలో నూతన దంపతులకు విష్ణుమూర్తి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. దీనికి బదులుగా చివరిరోజు నూతన దంపతుల వద్దకు అతిథిగా వెళ్లిన విష్ణుమూర్తికి శివపార్వతులు పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈక్రమంలో గురువారం రాత్రి స్థానిక విష్ణాలయంలో అర్చకుడు హనుమాచార్యులు విష్ణుమూర్తికి ప్రత్యేక అలంకరణ చేసి గరుడ వాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. అడుగడుగునా భక్తులు విష్ణుమూర్తికి కొబ్బరికాయలు, పూలు, పండ్లను నైవేద్యంగా సమర్పించి మంగళ హారతులు పట్టారు.

రామదాసుకండ్రిగలో కాకాణి ఎన్నికల ప్రచారం నేడు

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని రామదాసుకండ్రిగలో శనివారం ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య శుక్రవారం తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు రామదాసుకండ్రిగ, అనంతరం ఇడిమేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి కాకాణి

పొదలకూరు : మండలంలోని నేదురుమల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ముత్తుకూరు మండలం ఈపూరు గ్రామ పర్యటనలో ఉన్న మంత్రిని నేదురుమల్లి సర్పంచ్ ఉడతా రమేష్ ఆధ్వర్యంలో వారు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ వైపు పరుగులు పెడుతున్నట్లు తెలిపారు. సర్వేపల్లిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పాలన వల్లనే వలసలు పెరిగినట్లు వెల్లడించారు.

పెయ్యలపాళెం కోడలిగా అడుగుతున్నా..

• మా నాన్నను ఆశీర్వదించండి
• విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి విజ్ఞప్తి


ఇంటింటి ప్రచారం చేస్తున్న నేహారెడ్డి

కొడవలూరు : పెయ్యలపాళెం కోడలిగా అడుగుతున్నా.. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న మా నాన్న విజయసాయిరెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కుమార్తె నేహారెడ్డి కోరారు. మండలంలోని పెయ్యలపాళెంలో ఆమె తల్లి సునందారెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన మామయ్య అరబిందో ఫార్మా అధినేత పెనాక శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి స్వగ్రామమైన పెయ్యలపాళెంలో ప్రచారం చేయడం ఎంతో ప్రత్యేకంగా ఉందన్నారు. నా మెట్టినిల్లు పెయ్యలపాళేన్ని అరబిందో సంస్థ ద్వారా దత్తత తీసుకొని ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గ్రామంలో రోడ్లు, పాఠశాలలు, దేవాలయాలు, వాటర్ ప్లాంట్, కంటి శస్త్ర చికిత్స కేంద్రాలు ఇలా ఎన్నో చేశామన్నారు. గ్రామస్తులు తమపై చూపిస్తున్న ఆదరణ ఎంతగానో పులకింపజేసిందన్నారు. మా నాన్న విజయసాయిరెడ్డికి జిల్లాపై ఎంతో మమకారం ఉందన్నారు. ఇప్పుడు ఎంపీగా జిల్లా ప్రజలకు సేవ చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ విజయసాయిరెడ్డి వైఎస్సార్‌సీపీకి జగన్‌మోహన్‌రెడ్డి తరువాత స్థానంలో ఉన్న వ్యక్తి అని, ఆయన జిల్లాను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న తపనతో ఉన్నారన్నారు. ఎంపీగా ఆయన్ను, ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గంతో పాటు జిల్లా ఆదర్శంగా మారుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అరబిందో సంస్థ ప్రతినిధి పెనాక గోపినాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పెనాక నాగ శ్రీనివాసులురెడ్డి, అడపాల మోహనకృష్ణ, సుభాష్‌రెడ్డి, ఎంపీటీసీ పెనాక శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ పెనాక అనూష పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు


ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి

మనుబోలు : స్థానిక శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవాలయం(విష్ణాలయం)లో ఏకాదశి పూజలను శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకుడు హనుమాచార్యులు సూర్యోదయానికి ముందే స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణ గావించారు. అనంతరం సుప్రభాత సేవ జరిపించి వేద మంత్రోచ్చారణల మధ్య భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమాలకు దివంగత ఆమంచర్ల దయాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య ప్రమీలమ్మ, కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

ఓటమి భయంతోనే హత్యకు కుట్ర


మాట్లాడుతున్న డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు

• బాబు లాంటి నీచులకు బుద్ధి చెప్పాలి

కొడవలూరు : ప్రతిపక్షాలు ఓటమి భయంతోనే సీఎం జగన్‌పై హత్యకు కుట్ర పన్నారని, అయితే వైఎస్సార్‌సీపీపైనే బురద చల్లుతారా అని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు టీడీపీ నేతలపై మండిపడ్డారు. నార్తురాజుపాళెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిమెంట్ రాయితో తలలోని సున్నిత భాగంలో కొట్టడం ద్వారా సీఎంను హత్య చేయాలన్నదే టీడీపీ కుట్ర అని, జన బలం ఉన్న జగన్‌మోహన్ రెడ్డికి దాడి చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. చంద్రబాబు లాంటి నీచులను రాష్ట్రం నుంచి తరిమి కొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవూరు టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డి రూ.5 వేలతో జగన్ సంక్షేమాన్ని అడ్డుకోవాలని చూస్తోందని, అది సాధ్యం కాదన్నారు. గ్రామాల్లోని నాయకులను రూ.లక్షలిచ్చి ఎర వేయడంతో పాటు ఆలయాలు, చర్చిలు కట్టిస్తామని మభ్య పెడుతున్నారని, ప్రజలు గ్రహించాలన్నారు. ప్రజలు టీడీపీ ప్రలోభాల పట్ల అప్రమత్తంగా ఉండి సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ, సచివాలయాల మండల కన్వీనర్‌లు గంధం వెంకటశేషయ్య, కొండా శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఎ.మోహనకృష్ణ, ఎం.రంగారెడ్డి, కె.మల్లికార్జున, డి.శివకుమార్, ఎస్.మాణిక్యరావు, వి.నవీన్. పి.రవి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం


కోవూరు : మాట్లాడుతున్న గీతారెడ్డి, పూజారెడ్డి


మనుబోలు : ఎన్నికల ప్రచారంలో పూజిత

కోవూరు : పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి, కోడలు పూజారెడ్డి తెలిపారు. మండలంలోని పడుగుపాడు గ్రామం చంద్రమౌళినగర్‌లో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 ఏళ్లుగా సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వచ్చి ఇష్టానుసారం హామీలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అధికారంలో ఉండగా ప్రజలను పట్టించుకోని చంద్రబాబుకు ఇప్పుడు ఓటు అడిగే హక్కు లేదన్నారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన సాగించారని, ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. అధికారం కోసం పగటి వేషగాళ్లుగా వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. తొలుత ఆమెకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీఏబీ చైర్మన్ నిరంజన్ బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, పార్టీ నాయకులు రామిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఆర్.మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణ, అహ్మద్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, స్థానిక వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నాన్నను ఆశీర్వదించండి

మనుబోలు : ఐదేళ్ల పాటు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన మా నాన్నను మరోసారి ఓటుతో ఆశీర్వదించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత కోరారు. మనుబోలు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక విఘ్నేశ్వరాలయంలో పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అవ్వా తాతలు, మహిళలను పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్లుగా కాకాణి చేసిన సేవలను వారికి వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన వైనాన్ని గుర్తుచేశారు. కాకాణి ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా కాకుండా ఇంటి బిడ్డలా సేవలందించారని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించారని గుర్తుచేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం సమాజంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ అమలు చేసినట్లు తెలియజేశారు. ఇలాంటి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. తొలుత గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట ఎంపీపీ గుండాల వజ్రమ్మ, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, అజయ్‌కుమార్ రెడ్డి ఉపాధ్యక్షురాలు గుండాల చందన, సర్పంచ్ కంచి పద్మమ్మ, ఉప సర్పంచ్ కడవేటి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సాయిమోహన్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆదినారాయణ, భాస్కర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, నవకోటి, రమేష్, మహేంద్రవర్మ, కేవీఆర్‌గౌడ్, కోటేశ్వరగౌడ్, సుధాకర్‌రెడ్డి, వేణయ్య, మణి, దయాకర్, కిశోర్‌నాయుడు, గిరి తదితరులు పాల్గొన్నారు.

లేబూరులో..

ఇందుకూరుపేట : మండలంలోని లేబూరులో ఎన్నికల ప్రచారం శుక్రవారం జోరుగా సాగింది. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు రాజీనామా చేసిన వలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. మరోసారి రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అవసరం ఉందన్నారు. కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత వరిగొండ బాబయ్య, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకాణి గెలుపు ఖాయం

వెంకటాచలం : సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి 50 వేలకు పైగా మెజారిటీతో గెలవడం ఖాయమని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య పేర్కొన్నారు. మండలంలోని కసుమూరు పంచాయతీలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శుక్రవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటశేషయ్య మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలందరూ కలిసి చేసిన అభివృద్ధిని, వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడా మట్టిరోడ్డు కనిపించకుండా రూ.కోట్లాది నిధులు వెచ్చించి సీసీరోడ్లు నిర్మించినట్లు వివరించారు. ఏళ్ల తరబడి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు పంపిణీ చేసిన ఘనత మంత్రి కాకాణికే దక్కుతుందని చెప్పారు.

6, 7 వార్డుల్లో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : నగర పంచాయతీ పరిధిలోని 6, 7 వార్డుల్లో కోవూరు వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి రాహిస్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారం

పొదలకూరు : పట్టణ పరిధిలోని నర్సారెడ్డికాలనీ, బాలాజీనగర్, శింగయ్యచేను, శ్రీహరికాలనీ, కాకాణి రమణారెడ్డి నగర్, ఎమ్మార్వో కాలనీ తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం వేర్వేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కోనం చినబ్రహ్మయ్య మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పట్టణానికి కండలేరు నుంచి ప్రత్యేక పైపుల ద్వారా ప్రతినిత్యం తాగునీరు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమణారెడ్డి, జెడ్పీటీసీ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సోమా అరుణ, సర్పంచ్ చిట్టెమ్మ, ఎంపీటీసీ జి.లక్ష్మీకల్యాణి, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, నాయకులు ఎం.శేఖర్ బాబు, ఎం.శివశంకర్, మద్దిరెడ్డి రమణారెడ్డి, మూలి సతీష్‌రెడ్డి, ఎం.రవికుమార్, ఆనందరావు, భారతమ్మ, శంకర్, ఎస్‌కే అంజాద్, టి.ప్రసాద్, రామిరెడ్డి, బాలకృష్ణ, ప్రసాద్, ఖాదర్, కండే వాసు, వాకాటి శివారెడ్డి పాల్గొన్నారు.

తాటిపర్తిలో..

మండలంలోని తాటిపర్తి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పామూరు లచ్చారెడ్డి పి.నారాయణరెడ్డి, ఆముదం సుధాకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, హజరత్‌రెడ్డి, పరంధామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని ఆశీర్వదించండి

తోటపల్లిగూడూరు : సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ కోరారు. వరిగొండ పంచాయతీ రావూరువారికండ్రిగ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హామీలన్నీ అమలు చేసిన వైఎస్సార్‌సీపీకి ప్రజలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూడూరు విష్ణుమోహన్‌రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లిపూడి సునీల్‌రెడ్డి, ఒబ్బారెడ్డి సురేష్‌రెడ్డి, కోటా శేఖర్‌రెడ్డి, సత్యదీపక్‌రెడ్డి, రవీంద్రయ్య, శ్రీనివాసులు, ప్రశాంత్, జగదీష్, శ్రీహరి, శేఖరయ్య, సుభాన్ పాల్గొన్నారు.


ఇందుకూరుపేట: ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు


వెంకటాచలం: ఎన్నికల ప్రచారం చేస్తున్న వెంకటశేషయ్య


బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఎన్నికల ప్రచారంలో రజత్‌కుమార్‌రెడ్డి


పొదలకూరు పట్టణంలో..


పొదలకూరు : తాటిపర్తిలో..


తోటపల్లిగూడూరు : రావూరివారికండ్రిగలో..